నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్ల మూసీవేత

నందికొండ, సెప్టెంబర్ 4 : నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు శ్రీశైలం నుంచి ఇన్‌ఫ్లో తగ్గడంతో డ్యాం క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదలను అధికారులు బుధవారం నిలిపివేశారు. గత నెల 25న క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదలను ప్రారంభించిన అదికారులు బుధవారం మధ్యాహ్నం వరకు కొనసాగించారు. సాగర్ రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 586.80 అడుగులు (304.2680 టీఎంసీల) ఉంది. కుడి కాల్వ ద్వారా 7,778 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్ర ద్వారా 29,516, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,800, వరద కాల్వ ద్వారా 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్‌కు 39,694 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా అదే స్థాయిలో అవుట్‌ఫ్లో కొనసాగుతున్నది.

మూసీ ఏడు గేట్ల ద్వారా నీటి విడుదల

కేతేపల్లి : మూసీ ప్రాజెక్టుకు బుధవారం 12,396.46 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతుండడంతో అధికారులు ఏడు క్రస్ట్‌గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఉదయం 10 గంటల వరకు నాలుగు గేట్ల ద్వారా నీటి విడుదలను కొనసాగించగా ఇన్‌ఫ్లో పెరగడంతో ఏడు గేట్లను నాలుగు అడుగుల మేర ఎత్తి 17,388 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 645(4.46 టీఎంసీలు) అడుగులు కాగా ప్రస్తుతం 642.20 (3.74 టీఎంసీలు) అడుగులు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

పోలీసుల తీరుపై స్పీకర్‌కు ఎమ్మెల్యే వీరేశం ఫిర్యాదు


స్పీకర్‌కు ఫిర్యాదు పత్రం అందిస్తున్న ఎమ్మెల్యేలు

నకిరేకల్, సెప్టెంబర్ 4 : గతనెల 30న భువనగిరిలో జరిగిన ఇరిగేషన్ సమీక్ష సమావేశం సందర్భంగా మంత్రుల కోసం ఏర్పాటుచేసిన హెలీప్యాడ్ వద్దకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వెళ్లేందుకు పోలీసులు అనుమతించలేదు. ఈ విషయమై పోలీసుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రోటోకాల్ పాటించని పోలీసులపై ఎమ్మెల్యే వేముల వీరేశం బుధవారం శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి ఆయన స్పీకర్‌కు ఫిర్యాదు అందించారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

- మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

కేజీబీవీ సిబ్బందితో మాట్లాడుతున్న నోముల భగత్

తిరుమలగిరి(సాగర్), సెప్టెంబర్ 4: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం మండ ల కేంద్రంలోని కేజీబీవీని ఆయన సందర్శించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారని, పాఠశాలను మార్చాలని అధికారులను కోరారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, జటావత్ రవినాయక్, మార్కెట్ మాజీ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, నాయకులు ఏడుకొండలు, నాసర్‌రెడ్డి, మెండె సైదులు, రమావత్ రాజేశ్‌నాయక్ ఉన్నారు.

నారాయణ మృతికి సంతాపం

త్రిపురారం : మండల కేంద్రానికి చెందిన డాక్టర్ చింతల నారాయణ బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ వారి ఇంటికి వెళ్లి నారాయణ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామెర్ల జానయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గుండెబోయిన వెంకన్న, పామోజు వెంకటాచారి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు జంగిలి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి, పార్టీ అనుముల అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు ఉన్నారు.

పేదింటి ఆడ బిడ్డలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎమ్మెల్యే బాలునాయక్

మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట(దేవరకొండ), సెప్టెంబర్ 4 : పేదింటి ఆడ బిడ్డల పెండ్లికి కల్యాణలక్ష్మి ద్వారా ఆర్థికసాయం అందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తున్నదని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. బుధవారం దేవరకొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 37 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం దేవరకొండ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మట్టి గణనాథులను పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి భూ సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీరాములు, తాసీల్దార్ శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్లయ్య, గోవర్ధన్‌రెడ్డి, హరికృష్ణ, సతీశ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి మినీ బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్ ప్రారంభం

మిర్యాలగూడ, సెప్టెంబర్ 4: యునెక్స్ సన్‌రైజ్ 3వ రాష్ట్రస్థాయి మినీ బ్యాడ్మింటన్ పోటీలను బుధవారం పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్ స్టేడియంలో ప్రారంభమయ్యాయి. పోటీలను ఎంబీఏ గౌరవాధ్యక్షుడు డాక్టర్ అంజయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 200 మంది క్రీడాకారులు టోర్నమెంట్‌లో పాల్గొననున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంబీఏ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రశాంత్, రంగారావు, మధుబాబు, శ్రీనాథ్‌రెడ్డి, నవీన్, రామకృష్ణ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

INDUSIND BANK
COMMERCIAL VEHICLE FOR SALE
AL3118 IL SUPER 8x2
Haulage 5350 MM (210)
2016 Model TS05UB9729
Deal No. AVK02003D
Cell No. 9959445310
D.No. 797, 1st Floor,
Bharath Reddy Complex
Opp: MRO Office, Main Road
Kodad-508206

CHANGE OF NAME
★I, BOLLA NADENDLA SUPRIYA, W/o. Bolla Sai Kishore, R/o. 11-128/B, Azad Nagar, Nr Master Minds School, Kodad-Mdl, Suryapet-508206.T.S. Changed my Name As NADENDLA SUPRIYA.
NT-334711

PLOT FOR SALE
★హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీ... శ్రీశైలం హైవే HMDA, DTCP ప్లాట్లు కలవు. ఇప్పుడు మాత్రమే తక్కువ ధరలో మహేశ్వరం, ముచ్చర్ల... మరో న్యూయార్క్.. Cont: 8008091512.
NT-332640

WANTED
★హరేకృష్ణ హోంలేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331758

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మరి "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ మీ సమీపాన కార్యాలయం, (పూర్ణ సర్వేపల్లి, మరం సల్లగూడ)
సల్లగూడ : 9182777626 | సల్లగూడ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | నాగార్జునసాగర్ : 9182777630 | చందంపేట : 9182777630
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777100 | హుజూర్‌నగర్ : 9182777630

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి
- గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలను అప్రమత్తం చేసిన ప్రత్యేకాధికారులు

త్రిపురారం : ప్రజలతో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి శ్రీదేవి

త్రిపురారం, సెప్టెంబర్ 4: గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు అందుబాటులో ఉండాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, మండల ప్రత్యేకాధికారి శ్రీదేవి సూచించారు. బుధవారం మండలంలోని అంజనపల్లి, నీలాయగూడెం గ్రామాల్లో ఎంపీడీఓ విజయకుమారితో కలిసి పర్యటించారు. గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగు పర్చాలని సూచించారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శులు, అధికారులు ఉన్నారు.

సీజనల్ వ్యాధుపై అప్రమత్తంగా ఉండాలి

నల్లగొండ రూరల్ : ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి డాక్టర్ ముస్తాక్ అహ్మద్ ఖాద్రీ సూచించారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ప్రత్యేకాధికారిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం మండలంలోని జీకే అన్నారం గ్రామాన్ని సందర్శించారు. పారిశుధ్యం మెరుగు పర్చేందుకు గ్రామ పంచాయతీ సిబ్బంది చర్యలు చేపట్టాలని, ఈ విషయంలో నిర్లక్ష్యంగా వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఎంపీడీఓ ఎస్.వెంకట్ రెడ్డి, పీఆర్ ఏఈ రమేశ్, జూనియర్ అసిస్టెంట్ గోదా, పంచాయతీ కార్యదర్శి యశ్వంత్ ఉన్నారు.

- గుర్రంపోడు : మండలంలోని తానేదార్ పల్లి, శాఖాజిపురం గ్రామాలను డీఎస్ఓ, మండల ప్రత్యేకాధికారి వి.వెంకటేశ్వర్లు సందర్శించారు. ఏఎమ్మార్పీ కాల్వలు, చెరువులు, కుంటలు బలహీనంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రజలను, రైతులను అప్రమత్తం చేయాలన్నారు. గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీఓ మంజుల, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రావుల సైదులు ఉన్నారు.
- అడవిదేవులపల్లి : ఎంఎస్ఓ రమావత్ దస్రు బుధవారం మండల పరిధిలోని గిరిజన బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్గించారు. ఆయన వెంట వైద్యుడు అజహర్ అహ్మద్, ఎంపీఓ మొహిసిన్ బిన్‌అహ్మద్, డాక్టర్ శ్రీరామాంజనేయులు, సీఓ ఉమామహేశ్వర్ ఉన్నారు.
- తిప్పర్తి : మండలంలోని రాయిన్‌గూడెం, మర్రిగూడెం గ్రామాల్లో మండల ప్రత్యేకాధికారి ఛాయాదేవి పర్యటించారు. పల్లెప్రకృతి వనం, అంగన్‌వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. ఆమె వెంట ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ సిబ్బంది ఉన్నారు.

సూర్యాపేట నుంచి సూరారం మీదుగా ఎక్స్‌ప్రెస్ బస్సులు

నల్లగొండ సిటీ, సెప్టెంబర్ 4 : సూర్యాపేట నుంచి సూరారం మీదుగా నల్లగొండకు ఆర్టీసీ బస్సులు నడుపనున్నట్లు ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రాజశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి రోజూ సూర్యాపేట నుంచి నకిరేకల్, తాటికల్, సూరారం మీదుగా నల్లగొండకు సూర్యాపేట డిపోకు చెందిన నాలుగు ఎక్స్‌ప్రెస్‌లను ఉదయం 5.30 నుంచి రాత్రి 9 గంటల వరకు నడిపిస్తున్నామని, దాంతో పాటు నల్లగొండ డిపో నుంచి సూర్యాపేటకు ఉదయం 5.40 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రతి గంటకు ఒక బస్సు చొప్పున నడిపిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

18.6 అడుగులకు చేరిన శాలిగౌరారం ప్రాజెక్టు

శాలిగౌరారం, సెప్టెంబర్ 4 : మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో శాలిగౌరారం ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతాల నుంచి వరదనీరు వచ్చి చేరుతున్నది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 21 అడుగులు కాగా బుధవారం నాటికి 18.6 అడుగుల నీరు నిల్వ ఉన్నది. ప్రాజెక్టు ఆయకట్టుకు ప్రసుత్తం వానకాలం సాగుకు నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండుతుండడంతో ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

బీఆర్ఎస్ నాయకుడి మృతికి మాజీ ఎమ్మెల్యే సంతాపం

మునుగోడు(చండూరు), సెప్టెంబర్4 : చండూరు మండలం తాస్కానిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వర్కాల సత్తయ్య(64) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మనుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి బుధవారం గ్రామానికి వెళ్లి సత్తయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట పార్టీ చండూరు మండలాధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న, నాయకులు గుర్రం వెంకట్ రెడ్డి, కొత్తపాటి సతీశ్, అన్నెపర్తి శేఖర్, కోడి వెంకన్న, పెద్దగొని వెంకన్న, గోపిడి వెంకట్ రెడ్డి, బొడ్డు సతీశ్, కావలి యాదగిరి, కురుపాటి సుదర్శన్, హరినాథరావు ఉన్నారు.

నేడు మిర్యాలగూడలో విద్యుత్ సరఫరా నిలిపివేత

మిర్యాలగూడ, సెప్టెంబర్ 4: పట్టణంలోని 11కేవీ హనుమాన్‌పేట ఫీడర్ కింద నేషనల్ హైవే టవర్లు నిర్మించే పనులు చేపడుతున్నందున గురువారం పట్టణంలోని రెడ్డికాలనీ, కాకతీయ స్కూల్, సాగర్‌రోడ్డులోని కొంత భాగం, ఫ్లై ఓవర్ వద్ద ఉన్న దుకాణాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

జోరుగా వినాయక విగ్రహాల కొనుగోళ్లు

నల్లగొండలో విక్రయానికి ఉంచిన వినాయక విగ్రహాలు

వినాయక చవితిని పురస్కరించుకొని వినాయక విగ్రహాల కొనుగోళ్లు జోరుగా సాగుతున్నాయి. బుధవారం నల్లగొండలోని పాత బస్తీతోపాటు పలు ప్రాంతాల్లో వ్యాపారులు ఏర్పాటు చేసిన విగ్రహాలను వివిధ గ్రామాల వారు కొనుగోలు చేసి తీసుకెళ్లారు. దాంతో ఆ ప్రాంతాల్లో సందడి నెలకొంది.

– రామగిరి, సెప్టెంబర్ 4

17న విశ్వకర్మ యజ్ఞం

పోస్టర్ ఆవిష్కరిస్తున్న యజ్ఞ నిర్వాహక కమిటీ సభ్యులు

రామగిరి, సెప్టెంబర్ 4: ఈ నెల 17న నల్లగొండలో విశ్వకర్మ యజ్ఞం నిర్వహిస్తున్నట్లు యజ్ఞ నిర్వాహక కమిటీ అధ్యక్షుడు గుంటోజు బ్రహ్మాచారి తెలిపారు. నల్లగొండలోని విశ్వకర్మ భవనంలో బుధవారం రాత్రి యజ్ఞానికి సంబంధించిన కరపత్రాలు, పోస్టర్లను ఆవిష్కరించారు. లోక కల్యాణార్థం నిర్వహించే యజ్ఞంలో అందరూ పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో కూరెళ్ల రమణాచారి, కమిటీ గౌరవాధ్యక్షుడు రథం వెంకటరత్నాచారి, కోశాధికారి పోలోజు శివకుమార్, ప్రధాన కార్యదర్శి ముళీధరాచారి, శంకరాచారి, యాదగిరి, మదనాచారి పాల్గొన్నారు.

'పర్యావరణ హితం కోసం మట్టి విగ్రహాలనే పూజించాలి'

నీలగిరి, సెప్టెంబర్ 4: పర్యావరణ హితం కోసం మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని జిల్లా అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర కోరారు. బుధవారం కలెక్టరేట్‌లో పర్యావరణశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోస్టర్‌ను ఆయన అవిష్కరించారు. కార్యక్రమంలో పర్యావరణ శాఖ ఈఈ శంకర్‌బాబు, ఏఈ రామకృష్ణ పాల్గొన్నారు.

మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లకోసం దరఖాస్తులు

రామగిరి, సెప్టెంబర్ 4: నల్లగొండలోని చర్లపల్లి సమీపంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఈ విద్యాసంవత్సరంలో డిగ్రీలో మిగిలిన సీట్ల భర్తీ కోసం ఈ నెల 5, 6న స్పాట్ అడ్మిషన్ల కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పవిత్రవాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకాం(జనరల్, కంప్యూటర్), బీజెడ్సీ, ఎంజెడ్సీ, ఎంపీసీ, ఎంఎస్‌సీఎస్‌లో సీట్లు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. అర్హత, ఆసక్తిగల వారు కౌన్సెలింగ్‌కు అన్ని విద్యార్హత సర్టిఫికెట్లు తీసుకొని హాజరుకావాలని కోరారు.

రిజర్వ్‌బ్యాంక్ జాతీయ క్విజ్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ

రామగిరి, సెప్టెంబర్ 4: భారతీ రిజ్వర్‌బ్యాంక్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించే క్విజ్ పోటీల పోస్టర్లను బుధవారం ఎంజీయూలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ అల్వాల రవి, బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం ఎస్. గోమతితో కలిసి ఆవిష్కరించారు. ఓఎస్‌డీ కొప్పుల అంజిరెడ్డి, ఆర్‌బీఐ జిల్లా మేనేజర్ టి.శ్రామిక్, ఎస్‌బీఐ అన్నెపర్తి మేనేజర్ రమ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

రేపు ఎంజీయూలో ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ఎంపిక

రామగిరి, సెప్టెంబర్ 4: ఎన్ఎస్ఎస్ జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొనేందుకు ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ఎంపికను ఈ నెల 6న నిర్వహిస్తున్నట్లు ఎంజీయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పి.మద్దిలేటి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు యూనివర్సిటీలో జరిగే ఎంపికకు అర్హులైన వలంటీర్లు హాజరుకావాలని కోరారు. ఎంపికైన వారిని ఈ నెల 17 నుంచి 23 వరకు బెంగుళూర్‌లో నిర్వహించే శిబిరానికి పంపనున్నట్లు పేర్కొన్నారు.

ఖమ్మం వరద బాధితుల సాయం కోసం నల్లగొండ సిబ్బంది

నీలగిరి, సెప్టెంబర్ 4 : ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలకు ఖమ్మం అతలాకుతలమైంది. దానిని పునరుద్ధరించేందుకు కార్పొరేషన్ సిబ్బందికి సాయంగా నల్లగొండ మున్సిపాలిటీ సిబ్బంది బుధవారం తరలివెళ్లారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్, ఇద్దరు జవాన్లు, 50 మంది పారిశుధ్య కార్మికులు, గుల్బర్ మిషన్‌తోపాటు డ్రైవర్, క్లీనర్ మొత్తం 55 మందిని ప్రత్యేక వాహనంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ పంపించారు.

ప్రతి మహిళాకు రూ. 2500 ఇవ్వాలి : ఐద్వా

రామగిరి, సెప్టెంబర్ 4: కాంగ్రెస్ ప్రభుత్వ ఎన్నికల్లో మహిళాలకు ఇచ్చిన హామీ మేరకు రూ. 2500 అందించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. బుధవారం దొడ్డి కొమురయ్య భవనంలో జరిగిన ఐద్వా జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి, కొండ అనూరాధ, సరోజ, తుమ్మల పద్మ, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

వినాయక మండలపాల వద్ద నిబంధనలు పాటించాలి

శాంతికమిటీ సమావేశాల్లో సీఐలు

నార్కట్‌పల్లిలో మాట్లాడుతున్న సీఐ రాజశేఖర్

కొండమల్లేపల్లిలో మాట్లాడుతున్న సీఐ

నకిరేకల్, సెప్టెంబర్ 4 : వినాయక మండపాల ఏర్పాటుకు అనుమతులు తీసుకోవడంతో పాటు మండపాల వద్ద నిబంధనలు పాటించాలని నకిరేకల్ సీఐ రాజశేఖర్ సూచించారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం నకిరేకల్ పట్టణంలోని శకుంతల ఫంక్షన్‌హాల్లో పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండప ప్రాంతంలో ఏవైనా అవాంఛనీయ ఘటన జరిగితే దరఖాస్తుదారులు, ఉత్సవ కమిటీ సభ్యులే బాధ్యత వహించాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ బాలయ్య, ఎస్ఐలు గోపికృష్ణ, లచ్చిరెడ్డి, నాయకులు, పాల్గొన్నారు.

ప్రశాంతంగా జరుపుకోవాలి

మర్రిగూడ : గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ రంగారెడ్డి సూచించారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఉత్సవ కమటీ, యువజన సం ఘాల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో నిబంధనలపై అవగామన కల్పించారు.

కొండమల్లేపల్లి : వినాయక చవితి, మిలాదున్ నబీ పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని సీఐ ధనుంజయగౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు, కుల పెద్దలతో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐలు రామ్మూర్తి, మోత్యానాయక్ పాల్గొన్నారు.

నల్లగొండ సిటీ : కనగల్ పోలీస్ స్టేషన్‌లో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో నిర్వహించిన శాంతి కమిటి సమావేశంలో ఎస్ఐ విష్ణుమూర్తి మాట్లాడారు. విగ్రహాల ఏర్పాటుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో సీఐ నాగరాజు పాల్గొని పలు సూచనలు చేశారు. వినాయక ఉత్సవాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. సమావేశంలో ఎస్ఐ క్రాంతికుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

- డీఎంహెచ్ఓ శ్రీనివాస్

వైద్యులకు సలహాలిస్తున్న డీఎంహెచ్ఓ శ్రీనివాస్

మాడ్గులపల్లి, సెప్టెంబర్ 4: ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా వైద్య సబ్బంది అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్ఓ పొట్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని పాములపాడు పీహెచ్‌సీని ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఆస్పత్రిలో కాన్పుల సంఖ్య పెంచేందుకు వైద్యులు కృషి చేయాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్ఓ గీతావాణి, డాక్టర్ సత్యనారాయణ, కార్తీక్, భార్గవి, సీహెచ్ఓ మోతీలాల్ ఉన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

- ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు, సెప్టెంబర్ 4 : మునుగోడు నియోజకర్గంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బీ రోడ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. రోడ్లకు ఇరువైపులా కంపచెట్లను తొలగించడానికి ప్రత్యేక అభివృద్ధి నిధుల నుంచి రూ.15లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా 50.75 కిలో మీటర్ల మేర 26 రోడ్లకు రూ.48కోట్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. దళితవాడలో అంతర్గత రోడ్ల కోసం రూ.10కోట్లతో ప్రభుత్వానికి నివేదిక పంపించినట్లు తెలిపారు. అనంతరం రోడ్ల మరమ్మతు పనుల పురోగతి, విద్యుత్ పనులు, గంజాయి రవాణా అరికట్టడంపై చర్చించారు. బెల్టుషాపుల నిర్మూలనకు కృషి చేసిన కచాలపురం, జక్కలవారిగూడెం గ్రామస్తులను సన్మానించారు. ఆయా గ్రామాల అభివృద్ధికి రూ.10లక్షలను మంజూరు చేశారు. సమావేశంలో చండూరు సీఐ వెంకటయ్య, స్థానిక ఎస్ఐ సీహెచ్. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ మండలస్థాయి క్రీడాపోటీలు

తిరుమలగిరి(సాగర్), సెప్టెంబర్ 4: ఎస్‌జీఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. క్రీడలను ఎంఈఓ తరి రాములు ప్రారంభించి మాట్లాడారు. మండల స్థాయి పోటీల్ల